
నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ సునీల్‌రావు, నాయకులు, రైతులు

చిగురుమామిడి: ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

హోరెత్తిన నిరసనలు

- కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' ఎగవేతపై బీఆర్ఎస్ శ్రేణుల ధర్నాలు, రాస్తారోకోలు

కాంగ్రెస్ సర్కారు రైతు భరోసాతో పాటు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ధర్నాలు, రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు చోట్ల సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మలను దహనం చేశారు.

జమ్మికుంట: గాంధీచౌక్‌లో ధర్నా చేస్తున్న నాయకుడిని ఈడ్చుకెళ్తున్న పోలీసులు

ఇల్లందకుంటలో..

చొప్పదండిలో..

కార్పొరేషన్/హుజూరాబాద్(జమ్మికుంట)/చొప్పదండి/హుజూరాబాద్ టౌన్/ ఇల్లందకుంట/ సైదాపూర్/ వీణవంక/మానకొండూర్/ శంకరపట్నం/ చిగురుమామిడి, అక్టోబర్ 20: నగరంలోని తెలంగాణ చౌక్‌లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, బీఆర్ఎస్ కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షుడు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, కొత్తపల్లి మండలాధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, రైతు నాయకుడు మంద రాజమల్లు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, సాగర్, ఐలేందర్, బీఆర్ఎస్ నాయకులు హరిప్రసాద్, చంద్రశేఖర్, మధు, రాజేందర్, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారన్నారు. సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు భరోసా ఇవ్వకుంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేశ్, ముత్యం రాజు, రమాదేవీరవిశంకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామాధ్యక్షులు, గ్రామ యూత్ అధ్యక్షులు, రైతు సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి డబ్బులను ఇవ్వకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై టైర్లువేసి నిప్పంటించి నిరసన వ్యక్తం చేశారు. దాదాపు అరగంటపాటు ధర్నా చేసిన తర్వాత పోలీసులు బలవంతంగా ధర్నాను విరమింపజేశారు. కొందరిని రోడ్డుమీద ఉండకుండా ఈడ్చుకుంటూ పక్కకు లాక్కెళ్లారు. బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. ఇక్కడ నాయకులు టంగుటూరి రాజ్‌కుమార్, పొనగంటి సంపత్, కనపర్తి లింగారావు, ఎం దిలీప్, రాజేశ్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, మనోహర్‌రావు తదితరులున్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఇక్కడ పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కొమురెల్లి, వీరస్వామి, మాజీ ప్రజాప్రతినిధులు రాజిరెడ్డి, దిలీప్‌రెడ్డి, రాజు, మొగిలి, రఫీఖాన్, మాజీ ఎంపీటీసీ ఓదెలు, రాంస్వరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, కుమార్, నరేందర్, వాసుదేవరెడ్డి, మురళి, కౌశిక్, రత్నాకర్, శేషు, దేవేందర్ తదితరులు ఉన్నారు. సైదాపూర్‌లోని కొత్తబస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, నాయకులు సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, రావుల రవీందర్‌రెడ్డి, తొంట ఓదెలు, పైడిమల్ల తిరుపతి, తొంట రజినీకాంత్, పైడిపల్లి రవీందర్, చిక్కుల సంపత్, మాదం స్వామియాదవ్, పోతిరెడ్డి హరిశ్‌రావు, పరుకాల నారాయణ, చాడ ఆదిరెడ్డి, వర్నె మోహన్‌రావు, పిల్లి కొమురయ్య, తాటిపల్లి జితేందర్‌రెడ్డి, కొంకట సంపత్, దోకిడి తిరుపతి, శ్యాంరెడ్డి, రమేశ్, శ్రీనివాస్, రవి, ప్రవీణ్, అనిల్, విజయ్, రమేశ్, నారాయణ ఉన్నారు. వీణవంక మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకాతిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు తాళ్లపల్లి మహేశ్‌గౌడ్, నాయకులు బండారి ముత్తయ్య, పోతుల నర్సయ్య, కిషన్‌రెడ్డి, రమేశ్, సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి, సారయ్య, దేవేందర్‌రెడ్డి, యాసిన్, శ్రీకాంత్, రమేశ్, భిక్షపతి, చైతన్య, రాజన్న, మధుకర్, కుమార్, రాజు, మొండయ్య, రవి తదితరులు ఉన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్– వరంగల్ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ, రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, బోళ్ల వేణుగోపాల్, నామాల శ్రీనివాస్, గడ్డం సంపత్, షేక్‌మీర్ బాబా, గోపు ఈశ్వర్‌రెడ్డి, మర్రి అశోక్‌యాదవ్, ఆరెపల్లి కిరణ్, అనవేణి రాజు, బొల్లం అనిల్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూ, రైతు భరోసా అమలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎల్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సతీశ్‌రెడ్డి, పీ సంజీవరెడ్డి, పీ రాజయ్య, శేషాచారి, సీహెచ్ వీరస్వామి, డీ భద్రయ్య, ఆదిత్య, రమేశ్, తిరుపతి, శంకర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్ పోతులవేణి శ్రీనివాస్, మండల నాయకులు పెనుకుల తిరుపతి, హనుమాండ్ల సత్యనారాయణ, రామోజు కృష్ణమాచారి, బెజ్జంకి రాంబాబు, నాగేల్లి రాజిరెడ్డి, మెడబోయిన తిరుపతి, పెసర రాజేశం, జక్కుల రవీందర్, దుడ్డేల లక్ష్మీనారాయణ, భూమి రెడ్డి, మక్బుల్ పాషా, బోయిన మనోజ్, చెప్యాల నారాయణరెడ్డి, గ్రామాధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, బోయిని రమేశ్, బుర్ర తిరుపతి, గిట్ల తిరుపతిరెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, యాళ్ల జనార్దన్ రెడ్డి, ఎస్ కే సిరాజ్, పిల్లి వేణు, చామకూర సంపత్ రెడ్డి, కొమ్మెర భూపతిరెడ్డి, తోడేటి శ్రీనివాస్, కయ్యం సారంగం పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తావద్ద బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా, నాయకులు గడ్డం చుక్కారెడ్డి, బందారపు అజయ్‌కుమార్ గౌడ్, మాచర్ల వినయ్, చీకట్ల రాజశేఖర్, ఏనుగు స్వామిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వీణవంకలో ధర్నా చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి
మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

చిగురుమామిడి, అక్టోబర్ 20: రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో చెలగాటమాడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులను ముంచుతున్న కాంగ్రెస్ సర్కారు
మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 20: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచుతున్నదని, రైతుల చేతిలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాగి మహిపాల్‌రావు, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, వేముల అంజి, రామిడి సురేందర్, ఆకుల మధుసూదన్, మడ్లపెల్లి గంగాధర్, ఎండీ నజీర్, ముక్కెర మల్లేశం, తోట మహిపాల్, వడ్లూరి ఆదిమల్లు, లింగాల దుర్గయ్య, గడ్డం స్వామి, ఎండీ అబ్బాస్, గంగాధర కుమార్, సుంకె అనిల్, మామిడిపెల్లి అఖిల్, గుంటుకు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శంకరపట్నం: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్నబీఆర్ఎస్ నాయకులు

రెడ్డి జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దారం జగన్నాథరెడ్డి

జగన్నాథరెడ్డి

తెలంగాణచౌక్, అక్టోబర్ 20: రెడ్డి జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దారం జగన్నాథరెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అప్పమ్మగారి రాంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, తనను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంరెడ్డితో పాటు సహకరించిన ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, ఆర్‌బీవీఆర్‌ఆర్ రెడ్డి సంఘం కోశాధికారి మధుకర్‌రెడ్డికి జగన్నాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఖాదీ వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, అక్టోబర్ 20: దీపావళి, కార్తీక పౌర్ణమి పండుగల సందర్భంగా కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో వచ్చే నెల 16 వరకు ఖాదీ వస్త్రాలు 40శాతం ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ వీ భిక్షపతి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి, నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు.

నాయీబ్రాహ్మణ సంఘ బలోపేతం కోసం కృషి

తెలంగాణచౌక్, అక్టోబర్ 20: తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని, సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతానని సంఘం జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న నీలం మొండయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జిల్లా ఎంపీగా ఉన్న సమయంలో సంఘ స్థలం కోసం నిధులు కేటాయించడానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సంఘాభివృద్ధి కోసం కేటాయించిన కోటి రూపాయల నిధులతో తీగలగుట్టపల్లిలో నాయీబ్రాహ్మణ సంఘం కల్యాణ మండపం నిర్మాణం పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. 27 సంవత్సరాలుగా నాయీబ్రాహ్మణ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 22న కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఎన్నికల్లో మండల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు ఓటు వేసి జిల్లా అధ్యక్షుడిగా తనకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు.

సరస్వతీ శిశుమందిర్‌కు రూ. లక్ష విరాళం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 20 : శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నిర్వహిస్తున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను ఇంటర్నేషనల్ స్కూల్‌గా మార్పు చేసేందుకు విద్యాపీఠం సంకల్పించింది. ఇందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణానికి పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉంటున్న జొన్నల మాధవీలత తన తల్లిదండ్రులైన జొన్నల హన్మంత రెడ్డి దంపతుల ద్వారా రూ. లక్ష విలువైన చెక్కు అందజేశారు. ఇక్కడ పాఠశాల అధ్యక్షుడు బలమూరి కరుణాకర్ రావు, కార్యదర్శి కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి

గంగాధర, అక్టోబర్ 20 : మండల కేంద్రానికి చెందిన మడ్లపెల్లి ప్రణయ్, మడ్లపెల్లి ప్రవళిక ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రణయ్ హైదరాబాద్‌లోనే చికిత్స పొందుతుండగా, ప్రవళిక చికిత్స తీసుకుని ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న గంగాధర వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ పర్రెం లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డి ఆదివారం ఆమెను పరామర్శించారు. ప్రవళిక, ప్రణయ్ ఇద్దరూ తమ పాఠశాలలోనే చదువుకున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ప్రణయ్ చికిత్స కోసం రూ. 10 వేలు అందజేశారు. అలాగే లయన్స్‌క్లబ్ సభ్యులు రూ.5 వేలు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

టఫ్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షురాలిగా మెహరజున్నీసా

కలెక్టరేట్, అక్టోబర్ 20 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా మెహరజున్నీసా నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులను ఆదివారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా మెహరజున్నీసా మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఉద్యమకారులు ఎడ్ల జోగిరెడ్డి, మోతె ఎల్లారెడ్డి, ఓరుగంటి ఆనంద్, సంజీవరెడ్డి, ఉల్లెంగల ఏకానందం, జిల్లా చైర్మన్ కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వీణవంక , అక్టోబర్ 20: మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు అనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, కేదారేశ్వర్, సాంబయ్య, శ్యాం, రాజయ్య, సుధాకర్, రాజమల్లు, శ్రీనివాస్, రాజమహ్మద్, రాజిరెడ్డి, పూర్వ విద్యార్థులు కుమారస్వామి, ఇంద్రసేనారెడ్డి, సునీల్, ముక్రంఖాన్, హైమత్, నాగరాజు, సురేశ్, అమరేందర్, సమ్మయ్య, అశోక్, రాజు, కొమురయ్య, శ్రీనివాస్, శ్వేత, శ్రీలత, శ్రీదేవి, స్వప్న, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

'జీవో 29 రద్దు చేయాలి'

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 20 : జీవో నంబర్ 29ని రద్దు చేయడంతో పాటు గ్రూప్–1అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా, తెలంగాణ చౌక్ వద్ద ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం సంఘం ప్రతినిధులు శ్రీకాంత్, తిరుపతి మాట్లాడుతూ, గ్రూప్–1 అభ్యర్థుల సమస్యలు పరిష్కరించి ఎలాంటి వివాదాలు లేకుండా పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలన్నారు. ఇక్కడ నాయకులు అరవింద్, తిరుపతి నాయక్, రాముడు, రాజశేఖర్, రాజేందర్, సందేశ్, ఆకాశ్, విష్ణు, సన్నీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమ పాఠశాలకు విరాళం అందజేత

విద్యానగర్, అక్టోబర్ 20: ఉమ్మడి కరీంనగర్ జిల్లా 1995 సంవత్సరం ఆర్మ్‌డ్ రిజర్వుడ్ కానిస్టేబుల్స్ 29 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంధుల ఆశ్రమ పాఠశాలకు చేయూతనందించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పాఠశాలను సందర్శించారు. పిల్లలు ఉతికిన బట్టలు ఆరేసుకోవడానికి వీలుగా షెడ్డు నిర్మాణం కోసం రూ.50 వేల విరాళం అందజేశారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని నర్మదా, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు

రామడుగు, అక్టోబర్ 20: ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి కరాటే పోటీల్లో మండలానికి చెందిన విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ విద్యాలయానికి చెందిన కాసారపు శ్రీవైష్ణవి మైనస్ 32 వెయిట్ అండర్ 17 విభాగంలో, అక్షర హైస్కూల్‌కు చెందిన కమటం అద్వైత మైనస్ 22 వెయిట్ అండర్ 14 విభాగంలో, జాపతి రక్షిత మైనస్ 64 వెయిట్ అండర్ 17 విభాగంలో బంగారు పతకాలను సాధించి ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఇక్కడ ఆయా పాఠశాలల కరాటే మాస్టర్స్ కె.వసంత్ కుమార్, క్యాస రాజశేఖర్, సుంకె రాజు ఉన్నారు.

బ్లూబెల్స్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

విద్యార్థుల నమూనాలు పరిశీలిస్తున్న అతిథులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 20 :జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో ఆదివారం లీడ్ కరిక్యులంలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా యూకేజీ నుంచి 5వ తరగతి చదువుతున్న దాదాపు 400 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ చార్ట్‌లు తయారు చేశారు. ప్రతి తరగతి నుంచి దాదాపు 70కి పైగా నమూనాలు ప్రదర్శించారు. నిత్యం ఉపయోగించే వస్తువులు, వాటి ఉపయోగాలు, ఆరోగ్యకరమైన ఆహారం తినడం వల్ల కలిగే లాభాలు, జింక్ ఫుడ్ వల్ల వచ్చే నష్టాలు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యా శాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ కే అశోక్ రెడ్డి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ సీహెచ్ జైపాల్ రెడ్డి, సైన్స్ రిసోర్స్ పర్సన్ కేఎస్ అనంతాచారి హాజరుకాగా, పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీతామనోహర్ రెడ్డి, బి. సురేందర్ రెడ్డి, కే సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 20: తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రిటైర్డ్ కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు, ఆసరా పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంపత్ కుమార్, పండరి, రవీందర్, ప్రభాకర్, మల్లారెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మీ దిక్కు రాను.. వదిలేయిర్రన్న..!
ఎమ్మెల్యే కవ్వంపల్లి అనుచరుడి వీడియో వైరల్

తిమ్మాపూర్, అక్టోబర్ 20: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అనుచరుడు, మొగిలిపాలెం గ్రామానికి చెందిన ఓ నాయకుడు ఉన్న వీడియో ఒకటి ప్రస్తుతం నియోజకవర్గంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. సదరు వ్యక్తి మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత వద్దకు వెళ్లగా, ఆమె కుటుంబసభ్యులు, స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసినట్లుగా ప్రచారం జరుగుతున్నది. వీడియోలో ఉన్న ప్రకారం.. అప్పటికే పొలం మడికట్లలో ఉరికించి కొట్టినట్లు ఉన్న ఆయనతో వీడియో తీస్తున్నవారు వార్నింగ్ ఇస్తున్నారు. 'ఈ విషయం ఎవరికీ తెలియదు కాబట్టి వదిలేస్తున్నం.. ఇంకోసారి ఇటువైపు వస్తే ఏమైనా చేస్తామని' వారు హెచ్చరిస్తుండగా, 'ఇంకోసారి రాను అన్న' అంటూ దండం పెట్టుకుంటూ సదరు నాయకుడు వెళ్లిపోతున్నాడు. కాగా, వారం క్రితం ఈ ఘటన జరిగినట్లుగా తెలుస్తుండగా.. ఈ విషయం మానకొండూర్ పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లినట్లు సమాచారం.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

గంగాధర, అక్టోబర్ 20 : గట్టుభూత్కూర్ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ